
https://vijayamdaily.com
# విజయం
అక్షర సమరానికి నాంది..
పేజీలు : 08
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
సోమవారం / ఏప్రిల్10 / 2023
https://vijayamdaily.com





# అధికారం ఎవరబ్బ సొత్తుకాదు..

- తెలంగాణ కుటుంబ పాలనగా మారింది
- రాత్రంతా చెప్పినా తెలంగాణ గోడు తీరదు
- అధికారం వస్తుందని పగటికలలు కంటున్నరు.. కలలు గానే మిలడం ఖాయం
- చందాల దందాలకు కాలం చెల్లింది
- దందాలు మానుర్రీ..లేకుంటే ప్రజా బడిత పూజ తప్పదు
- ఉద్యమకారులందరు ఏకమవుతున్నారు.. మూల్యం చెల్లించక తప్పదు: జూపల్లి
- కొత్తగూడెం ఆత్మీయ సమ్మెళనం కార్యక్రమంలో పొంగులేటి, జూపల్లి ఆగ్రహం
- భారీగా తరలివచ్చిన కార్యకర్తలు

(కొత్తగూడెం ప్రతినిధి-విజయం న్యూస్)
ప్రపంచంలోనే అధికారం ఎవరాబ్బ సొత్తుకాదు.. సత్తా ఉన్నవారికి, సేవలందించేవారికి, నిజాయతీ పరిపాలన చేసేవారికి నాలుగు రోజులు అధికారం దూరం కావోచ్చేమో..? కానీ అధికారం రావడం పక్కా అని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. తెలంగాణాలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకుండా మోసం చేస్తూ...2లో..





# హ్యాట్రిక్ కొట్టడమే మన లక్ష్యం..

- మళ్ళీ బీఆర్ఎస్ ను అధికారం లోకి తేవాల్సిన బాధ్యత మనపై ఉంది..
- బీఆర్ఎస్ శ్రేణుల్లో సరికొత్త జోష్
- మనం చేసిన పథకాలు విరివిగా చర్చ జరిగేలా చూడాలి..
- నగరాభివృద్ధిని వీడియోస్ రూపంలో డివిజన్లలో ప్రదర్శించాలి
- నాయకులు, కార్యకర్తల్లో నూతన ఉత్తేజాన్ని నింపిన మంత్రి పువ్వాడ
- కార్యకర్తలకు వడ్డించి, వారితో కలిసి సహపంక్తి భోజనం

4లో..

# పేదప్రజలకు అండగా నిలవడమే నా లక్ష్యం

- పార్టీలకు అతీతంగా సేవలందిస్తున్నా
- దేశానికే ఆదర్శంగా తెలంగాణ పరిపాలన
- సీఎం కేసీఆర్ సారధ్యంలోనే బంగారు తెలంగాణ తథ్యం
- నేలకొండపల్లి ఆత్మీయ సమ్మెళనంలో ఎమ్మెల్యేకందాళ ఉపేందర్ రెడ్డి

2లో..



కూసుమంచి/నేలకొండపల్లి, ఏప్రిల్ 9 (విజయం న్యూస్)
పేద ప్రజలకు అండగా నిలవడమే నా లక్ష్యమని, పార్టీలకు అతీతంగా ఎన్నో సేవా కార్యక్రమాలను అందించానని, రాబోయే రోజుల్లో కూడా అందిస్తానని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అన్నారు. నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మెళనం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ నేను పెద్దగా మాట్లాడటం కంటే ప్రజలందరి సమస్యలను తెలుసు కుని వారు అడగకుండానే సమస్యను పరిష్కరించేందుకు పనిచేస్తున్నానని అన్నారు. పాలేరు నియోజక వర్గంలో చిన్నారుల నుంచి పెద్దల వరకు

# పాలేరు గడ్డ కాంగ్రెస్ అడ్డ

- పాలేరులో ఎగిరేది కాంగ్రెస్ జెండానే
- ఎవరు ఎవరితో కలిసినా ఎగిరేది కాంగ్రెస్ జెండానే
- విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్ పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు

6లో..



# కార్యకర్తలే బీఆర్ఎస్ బలగం..బలం

- తెలంగాణ పై కేంద్రం వివక్ష
- పన్నుల రూపంలో దండుకుంటున్న కేంద్రం..
- హైదరాబాద్ తో పోటీపడుతున్న ఖమ్మం
- ఖమ్మం త్రీ టౌన్ ఆత్మీయ సమావేశంలో నామ నాగేశ్వరరావు

6లో..

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)
కార్యకర్తలే బీఆర్ఎస్ పార్టీ కి బలం.. బలగమని, వారే పార్టీకి బ్రహ్మాండమైన పునాదులని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం జరిగిన ఖమ్మం త్రీ టౌన్ ఆత్మీయ సమావేశంలో నామ మాట్లాడారు.

# అధికారం ఎవరబ్బా సొత్తుకాదు



### మొదటి పేజీ తరువాయి..

ధర్మకర్తగా ఉండాల్సిన ముఖ్యమంత్రి ఆధర్మకర్తగా మారి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని ఖమ్మం మాజీఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , మాజీ మంత్రి జూపల్లి క్రిష్ణారావు కేసీఆర్ పాలనపై ధ్వజమెత్తారు. ఆదివారం కొత్తగూడెం ప్రకాశం స్టేడియం లో జరిగిన కొత్తగూడెం కు చెందిన పొంగులేటి శీనన్న అభిమానుల ఆత్మీయ సమ్మేళనంలో కార్యక్రమంను ఏర్పాటు చేయగా, ఆయన వారు పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. కేసీఆర్ ఇబ్బంది పెట్టినవారంతా ఐక్యం అవుతున్నారని అందుకు బీజం పడిందని, పెట్టిన ఇబ్బందులకు మూల్యం చెల్లించలేక తప్పదని హెచ్చరించారు . అధికారం ఎవడబ్బ సొత్తుకాదు అధికారం ఉండాలి కదా అని అధికారుల ద్వారా ప్రజలను ఇబ్బందులు పెడితే ఫలితం అనుభవించకతప్పదని గుర్తుంచుకోవాలని అన్నారు. మూడవసారి ముఖ్యమంత్రి కేసీఆర్ కలలు కలలుగానే మిగులుతాయని అన్నారు. అనేక మంది త్యాగాలఫలితంగా వచ్చిన తెలంగాణ ను తమ వల్లనే వచ్చిందని చెప్పుకుంటూ అంతా నేనే నాదే అనే స్వార్థం తో విర్రవీగుతున్న ముఖ్యమంత్రికి ప్రజలు గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. నిధులు, నీళ్లు, నియామకాలు అన్న సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రజలకు ఏమి చేశారని ప్రశ్నించారు . రైతులకు రుణమాఫీ లేదు .దళితులకు మూడు ఎకరాలు భూమి ఇవ్వలేదు, నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవు నీటిపేరుతో దోపిడీకి తెరలేపారని కేసీఆర్ పాలనను దుయ్యబట్టారు . నాడు ఉద్యోగులు, కళాకారులూ, విద్యార్థులు, కార్మికులు కర్షకులు లేకపోతె తెలంగాణ రాష్ట్రం సాకారం ఆయ్యేదేనా అని ప్రశ్నించారు. ఉద్యమంలో పాల్గొని తమ ప్రాణాలను రాష్ట్రం కోసం బలిదానం చేసిన కుటుంబాలను ఒక్కొక్కరికి 10 లక్షలు, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం చొప్పున ఇచ్చి ఆదుకుంటామని చెప్పిన కేసీఆర్ చెప్పినమాటకు కట్టుబడి ఉన్నారా..? అని ప్రశ్నించారు .. ఆర్థికంగా మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత కేసీఆర్ దేనని విమర్శలు గుప్పించారు. దళితులకు దళిత బందు అన్న కేసీఆర్ 17 లక్షల కుటుంబాలకు ఇస్తామని చెప్పి కేవలం 4 వేల కోట్లు ఇచ్చారని అందులో ఒక్క హుజూర్ నగర్ లోనే 2 వేల కోట్లు ఎన్నికల సందర్భంగా ఇవ్వగా రాష్ట్రమంతా ఇచ్చింది కేవలం 2 కోట్లే అన్నారు. ఈ విధంగా 17 లక్షల కుటుంబాలకు దళిత బందు ఇవ్వాలంటే 80 సంవత్సరాలు పడుతుందని వివరించారు. గిరిజనులకు , ముస్లిం మైనార్టీలకు రిజర్వేషన్లు ఇస్తామన్న కేసీఆర్ కేవలం శాశనసభ లో తీర్మానాలకు పరిమితమైయ్యారని దెప్పిపొడిచారు . 2014 తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికీ బాండ్ల రూపంలో ఆదాయం కలిగి ఉన్న సింగరేణి నేడు 8 వేల కోట్లు అప్పుల కుప్పగా మారిందని పేర్కొన్నారు . ప్రశ్నపత్రాల లీకులు, లిక్కర్ స్కాం లతో రాష్ట్రం పరువు పోయిందని దుయ్యబట్టారు. ఎలాంటి ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలని ప్రజలు కృతనిశ్చయంతో ఉన్నారని అన్నారు. ఇక చందాల దందాలా వ్యవహారంపై మాట్లాడుతూ వాటికీ కాలం చెల్లిందని అలాంటి వారిని విమర్శించారు. జూపల్లి ప్రత్యేకంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకున్నది సరిపోదని భారత రాష్ట్ర సమితి పేరుతో దేశాన్ని దోచుకోవడానికి బయలుదేరారని అన్నారు. పొంగులేటి వెంట రావడానికి సిద్ధపడ్డ సర్పంచులను ప్రజా ప్రతినిధులను నిధులు ఇవ్వమంటూ బెదిరింపులకు పాల్పడడం హేయమైన చర్యని అన్నారు. కేసిఆర్ పాలనలో ప్రజాస్వామ్యం అణచి వేయబడుతుందని అందుకే పొంగులేటి తో చేతులు కలిపానని అన్నారు. తెలంగాణను దోచుకుంటున్న దుర్మార్గుడు కేసీఆర్ అని కొత్తగూడెం వేదికగా ఆయన పతనం మొదలైందని అన్నారు. తెలంగాణ సాధన కోసం పదవులకు రాజీనామా చేసి తెలంగాణ ప్రజలు ఏనాడో వెలివేశారని అన్నారు.




## బీఆర్ఎస్ పేరుతో దేశాన్ని దోచుకోవడానికి కేసీఆర్ బయలుదేరాడు- జూపల్లి

ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ పార్లమెంటు సభ్యుడు పొంగులేటి శ్రీనివాస రెడ్డి కొత్తగూడెంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనానికి భారీ సంఖ్యలో పొంగులేటి అభిమానులు హాజరయ్యారు. ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా జూపల్లి కృష్ణారావు హాజరయ్యారు.ఆత్మీయ సమ్మేళనం వేదికగా తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ పై విమర్శల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ రాత్రంతా చెప్పినా తెలంగాణ ప్రజల గోడు తీరదని సీఎం కేసిఆర్ నీ ఎద్దేవా చేశారు. ఎందరో అమరుల ప్రాణ త్యాగాల ఫలితంగా వచ్చిన తెలంగాణను తాకట్టు పెట్టే పరిస్థితి తీసుకొచ్చావు అన్నారు. తెలంగాణ వస్తే కావాలి కుక్కలా ఉంటానని దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని అప్పుల తెలంగాణని చేసారని ఉద్యమంలో పాల్గొన్న వారికి ప్రగతి భవన్ తలుపులు ఎందుకు తెరచుకోవని ప్రశ్నించారు. 12వేల గ్రామపంచాయతీలను మోసం చేసిన ఘనత కేసిఆర్ దేనని అన్నారు. 17 లక్షల మందికి దళిత బంధు ఇస్తానని చెప్పిన నువ్వు ఇంతవరకు ఎంతమందికి దళిత బంధు ఇచ్చావని సూటి ప్రశ్న సంధించరు. ఈ ఆత్మీయ సమ్మేళనం వేదికగా రాష్ట్ర మొత్తం ఖమ్మం వైపు చూస్తుందని రానున్న ఎన్నికల్లో పొంగులేటి శ్రీనివాసరెడ్డి సారధ్యంలో ఖమ్మం జిల్లా పదికి పది స్థానాలు సాధించి కేసీఆర్ కి గుణపాఠం చెప్పాలని జిల్లా ప్రజలకు జూపల్లి పిలుపునిచ్చారు. ఈసభకు జిల్లాపరిషత్ చైర్మన్ కోరం కనకయ్య అధ్యక్షత వహించారు. సభలో డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయబాబు, డీసీసీబీ డైరెక్టర్లు తుళ్లూరు బ్రహ్మయ్య, వెంకటేశ్వర రెడ్డి, చౌదరి, పాయం వెంకటేశ్వర్లు, స్వర్ణకుమారి, కోటా రాంబాబు, బొర్రా రాజశేఖర్, సుతగాని జైపాల్ గోసు మధు, పిడమర్తి రవి, దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు ..

# పేదప్రజలకు అండగా నిలవడమే నా లక్ష్యం

### మొదటి పేజీ తరువాయి..



కులమతాలకు, పార్టీలకు అతీతంగా అందరికి సహాయం చేస్తున్నానని అన్నారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో వచ్చే ప్రభుత్వ పథకాలతో పాటు సీఎం రిలీఫ్ ఫండ్, సంక్షేమ పథకాలతో పాటు నా స్వంత ఖర్చులతో పేద ప్రజలకు సహాయం చేస్తున్నానని తెలిపారు. నా స్వంత నియోజకవర్గ ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలనదే నా తపన అని అన్నారు. ప్రజలందరు కూడా తనను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో సుపరిపాలన కొనసాగుతుందని, ప్రభుత్వ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. కేంద్రప్రభుత్వం పథకాలకు అవార్డులను ప్రకటించిందంటే అందులో మొదటి స్థానంలో తెలంగాణ ఉండటం సంతోషకరమన్నారు. సీఎం కేసీఆర్ పరిపాలనలో ప్రజలందరు సుఖసంతోషాలతో ఉన్నారని అన్నారు. ఆయన పరిపాలనతోనే బంగారు తెలంగాణ సాధ్యమని కొనియాడారు.

## తెలంగాణ సొమ్ముతో కేంద్రం కులుకుతుంది: నామా నాగేశ్వరరావు.

తెలంగాణ ప్రజాప్రతినిధులంటే బీజేపీ కి అలుసుగా మారిందని ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు పేర్కొన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయం లో ఆదివారం నిర్వహించిన మండల స్థాయి బిఆరెస్ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. ఖమ్మం-దేవరపల్లి జాతీయ రహదారి ప్రారంభోత్సవంలో తన పేరు కూడ అహ్వానంలో చేర్చలేదని అన్నారు. తెలంగాణ బిడ్డలను చులకనగా చూస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ సొమ్ముతో కేంద్రం. కులుకుతుందని ఆరోపించారు. వచ్చేది మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు. తెలంగాణ కు రావాల్సిన నిధులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూధన్ మాట్లాడారు. సిట్టింగ్ లకు సీట్లు ఇస్తామని కేసీఆర్ చెప్పారని అన్నారు. కావునా సీట్ల గురించి కార్యకర్తలకు చర్చ అవసరం లేదని అన్నారు. ప్రసంగాలు కాకుండా ప్రజల్లోకి వెళ్లాలని సూచించారు. తెలంగాణా వచ్చినంకనే రాష్ట్ర అభివృద్ధి జరిగిందన్నారు. పెద్ద పెద్ద ప్లెక్సీ లను పెడితే నాయకులు కాలేరన్నారు.. నిత్యం ప్రజలలో ఉంది అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించాలని, ప్రజల కష్ట, సుఖాలలో పాలుపంచుకుంటేనే గుర్తింపు వస్తుందని చెప్పారు. పాలేరు లో గులాబీ జెండా ఎగరాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పాలేరు శాసనసభ్యులు కందాళ ఉపేందర్రెడ్డి మాట్లాడారు. కేసీఆర్ లాంటి మంచి మనస్సు ఉన్న అధికారం ఇస్తే ఎంత అభివృద్ధి జరిగిందో మనమంతా చూశామని అన్నారు. పార్టీలకు అతీతంగా పని చేయాలని సూచించారు. ప్రతీ ఒక్కరికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

## అందరం గులాబీ పార్టీ కోసమే పని చేస్తున్నాం: తాతామధు



ప్రతి ఒక్కరం గులాబీ పార్టీ కోసం సైనికుల్లా పనిచేయాలని, పనిచేస్తామని ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తాతామధు తెలిపారు. నవంబర్ లో జరిగే కురుక్షేత్ర యుద్ధానికి మనమేం చేయాలో చర్చ చేయాలని కోరారు. అందరికంటే ఎక్కువ పనిచేయాలని నాకుందని, మీరు కూడా అంతకంటే ఎక్కువ పనిచేయాలని సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో నాకోసం పనిచేసిన వారిలో కందాళ ఒకరని, నా గెలుపు కోసం పనిచేసిన ఆయన కోసం నేను కష్టపడి పనిచేస్తానని హామినిచ్చారు. తెలంగాణ వచ్చినంకనే ఈ రాష్ట్ర అభివృద్ధి జరిగిందన్నారు. ఉపేందర్ రెడ్డి తప్ప మిగిలిన ప్రజాప్రతినిధులు అందరూ కారు గుర్తుపై గెలిచిన వారేనని, ఉపన్యాసాలు కాదు, గులాబీ జండా ఎగరేసే భాద్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని పిలుపునిచ్చారు. సమస్యలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకెళ్తేనే ప్రజల మనస్సు గెలుస్తామన్నారు. చేసిన పనులను చెప్పుకోవాలి, ప్రతి గ్రామంలో ప్లెక్సీ లు ఏర్పాటు చేయాలి... అలాగే కేంద్రం , విపక్షాల వైఫల్యాలను కూడా ప్రజలకు తెలపాలి... విస్తృతమైన చర్చ అభివృద్ధి, సంక్షేమం పై జరపాలని సూచించారు. సిట్టింగులందరికీ సీట్లిస్తామని ముఖ్యమంత్రి చెప్పారు... మీరు సీట్ల విషయమై చర్చ చేయనవసరం లేదన్నారు. క్యాంపులలో కూర్చుని ఉపన్యాసాలు చెప్పవద్దు...మీ పనల్లా ప్రజలతో ఉండటమేనని సూచించారు. పెద్ద పెద్ద ప్లెక్సీలు పెడితే నాయకులు కారని, కష్టపడి పనిచేస్తేనే నాయకులవుతారని అన్నారు. అందరి సహకారం తోపాలేరు గడ్డపై గులాబీ జండా ఎగరాలని కోరారు. కొంతమంది ముఖ్యమంత్రి గురించి చాలా మాటలు మాట్లాడుతున్నారని, ఆయన ఆధ్వర్యంలో మూడవ సారి గులాబీ జెండా ఎగరేయడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇంచార్జీ సుభాష్ రెడ్డి, డీసీసీబీ, డీసీఎంఎస్ చైర్మన్ లు కురాకుల నాగభూషణం, రాయల శేషగిరిరావు. రైతు సమన్వ సమితి జిల్లా అధ్యక్షుడు నల్లమల్ల వెంకటేశ్వరరావు, జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, డీసీఎంఎస్ డైరెక్టర్ లు నాగుబండి శ్రీనివాసరావు, ఇంటూరి శేఖర్, మార్కెట్ కమిటి చైర్మన్ శాంత, వివిధ మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీలు, పంచాయతీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్ లు,బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణా పై కేంద్రం కక్ష..

- సింగరేణి పై కుట్ర.. అన్నింటా వివక్షేనా?
- నిధులు, ప్రాజెక్టులు ఇవ్వకుండా అడ్డంకులు
- వెనుకబడిన జిల్లాకు రూ.1350 కోట్లు ఎగవేత
- సింగరేణి తెలంగాణా గుండెకాయ
- సింగరేణిని ప్రాణాలు పణంగా పెట్టి కాపడుకుంటాం
- విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు కేంద్రంపై మండిపాటు



(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధి చూసి ఓర్వలేక కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని బీఆర్ఎస్ లోక్ సభాపక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంటు సభ్యులు నామ నాగేశ్వర రావు పేర్కొన్నారు. కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు క్యాంప్ కార్యాలయంలో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో నామ నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వ పని తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ప్రతి విషయంలోనూ కేంద్రం తెలంగాణా పట్ల వివక్షత ప్రదర్శిస్తోందని అన్నారు .విభజన హామీలను అమలు చేయడం లేదని, రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు ఇవ్వకుండా కేంద్రం తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. పార్లమెంట్ లోపల ఒక విధంగా బయట మరో విధంగా మాట్లాడుతున్నారని అన్నారు. తెలంగాణా ప్రజలంతా సర్వం గమనిస్తూనే ఉన్నారని, రాబోయే కాలంలో ఆ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.తెలంగాణకు కేంద్రం సహకరించకపోవడంతో సీఎం కేసీఆర్ రాష్ట్రానికి సంబంధించిన నిధులను వెచ్చించి అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల నుంచి టాక్స్ రూపంలో పెద్ద ఎత్తున వసూలు చేసి తిరిగి ఇచ్చేటప్పుడు చేతులు రావడం లేదని అన్నారు.దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి పన్నుల రూపంలో 122 లక్షల కోట్లు వసూలు చేసిన కేంద్రం తిరిగి తెలంగాణాకు ఎంత ఇచ్చారని పార్లమెంట్లో అడిగితే వారి నుంచి సమాధానం లేదని అన్నారు. రాష్ట్రంలోని వెనుకబడిన జిల్లాలకు సంబంధించి మూడేళ్ళ గా రూ.450 కోట్లు చొప్పున రూ.1350 కోట్ల రూపాయలను కేంద్రం తెలంగాణకు చెల్లించకుండా ఎగవేసిందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించిన తర్వాత రాష్ట్రం సస్యశ్యామల మైందన్నారు. అలాగే సీతారామ ప్రాజెక్టు పూర్తి అయితే ఉమ్మడి ఖమ్మం జిల్లా మొత్తం సస్యశ్యామలం అవుతుందని తెలిపారు .రోడ్లను డీవోటీ పద్ధతిలో నిర్మిస్తూ ప్రజలపై భారం మోపుతున్నారని ధ్వజమెత్తారు. టోల్ టాక్స్ రూపంలో ప్రజల నుంచి డబ్బులు వసూలు చేయడం వల్ల ప్రజలపై భారం పడుతుందని చెప్పారు. హైదరాబాద్ కు ప్రధానమంత్రి వచ్చి ఖమ్మం - దేవరపల్లి రోడ్డుకు శంకుస్థాపన చేశారని , తనకు పంపిన ఆహ్వానం లో తన పేరు కూడా లేదన్నారు. లోక్సభలో రోడ్ల గురించి పెద్ద ఎత్తున పోరాటం చేయడం జరిగిందని ,పలుమార్లు లేఖలు కూడా రాయడం జరిగిందన్నారు. ఇంకా చాలా రోడ్లు కేంద్రం వద్ద పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు.

## సింగరేణిపై కుట్ర??

లాభాల్లో నడుస్తున్న సింగరేణిని కావాలనే ప్రైవేటు కంపెనీలకు అప్పజెప్పడానికి కేంద్రం కుట్ర పన్నిందని నామ నాగేశ్వరరావు మండిపడ్డారు.తెలంగాణా కు గుండెకాయ లాంటి సింగరేణి ని ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేట్ పరం కానివ్వమని,అవసరమైతే ప్రాణాలు పణంగానైనా పెట్టి కాపాడుకుంటామన్నారు .కేంద్రం కుట్రలను తిప్పి కొడతామని నామ స్పష్టం చేశారు. పోరాటాల ద్వారా అడ్డుకుని తీరుతామని స్పష్టం చేశారు. నష్టాల్లో ఉన్న గనులను సింగరేణి కి అప్పగించాలని కోరుతున్నా కేంద్రం పట్టించుకోవడం లేదన్నారు. పార్లమెంటులో మెజారిటీ ఉంది కదా అని ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని, పదవులు ,అధికారం ,చివరికి మనం కూడా శాశ్వతం కాదని తెలిపారు. మంచిగా నడుస్తున్నటువంటి వైజాగ్ స్టీల్ ఫ్యాక్టరీ ప్రైవేటు పరం చేయాలని కుట్ర పన్నారని బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ నిర్మించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని నామ తెలిపారు .విలేకరుల సమావేశంలో కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, భద్రాద్రి కొత్తగూడెం జెట్పీ వైస్ ఛైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, కొత్తగూడెం మున్సిపల్ ఛైర్మన్ తదితరులు పాల్గొన్నారు.



# జనహృదయనేత వెంకట్ గౌడ్

- నేడు క్రిస్టియన్ సోదరులు 41 రోజుల ఉపవాస దీక్షలో ముగింపు
- అల్పాహారంతో పాటు భోజన సౌకర్యం కల్పిస్తున్న మడత దంపతులు
- అన్ని మతాలకు అందరివాడుంటున్న పట్టణ , మండల ప్రజలు

ఇల్లందు ఏప్రిల్ 9(విజయం న్యూస్)

బంగారాన్ని ఎంత కలిస్తే మెరుగు వస్తుంది.. ఎక్కడైనా, ఏ పరిస్థితుల్లో ఉన్న దాని విలువ తగ్గదు.. అదేవిధంగా పట్టణ మండల ప్రజలకు సేవ చేయడంలో ఎల్లప్పుడూ ముందంజలో ఉంటారు మన మాజీ మున్సిపల్ చైర్మన్ , వైస్ చైర్మన్ మడత దంపతులు.. ప్రజలందరూ ఆయనను బంగారం లాంటి మంచి మనసున్న నాయకుడిగా, అన్ని మతాలకు ఆదరించే వాడిగా కొనియాడుతారు. ఉన్నవాడిగాను కొంతమందిని పోలుస్తారు.. లేనివాడుగాను కొంతమందిని పోలుస్తారు.. కానీ మడత వెంకట్ గౌడ్ ను ప్రజలు అందరివాడుగా పోలుస్తూ గర్వంగా చెప్పుకుంటారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను దసరా పండుగ రావణ దహనం కార్యక్రమం రంజాన్, తోఫా ఇఫ్తార్, విందు ఇవ్వాలన్నా, క్రిస్మస్ సోదరులకు క్రిస్మస్ కానుక, సేవ చేయాలన్న ఆయనకు ఆయనే సాటి. ప్రపంచవ్యాప్తంగా ఏసుక్రీస్తు కష్టాలు అనుభవించి గుడ్ ఫ్రైడే రోజు సిలువ వేసిన దినాన్ని పురస్కరించుకొని 41 రోజుల పాటు క్రిస్మస్ సోదరులు ఉపవాస దీక్షలు చేపడతారు. మనవాళ్ల పాపాలను మోస్తూ కరుణామయుడు సిలువ శిక్షను అనుభవించి లోకానికి శాంతి సందేశాన్ని ఇచ్చారు. క్రిస్టియన్ సోదరీ సోదరులు ఉపవాస దీక్షలు చేపడుతూ ప్రతిరోజు చర్చికి వెళ్లి ఏసుప్రభు కీర్తనలు, గీతా లాభనలు బైబిల్ పాఠాలను స్మరించుకుంటూ లోకాన్ని శాంతి మార్గంలో పైనుంచి ఎందుకు ఆశీర్వాదం అందజేయాలని ప్రార్థిస్తారు. నేడు క్రిస్టియన్ సోదరుల ఉపవాస దీక్షలు ముగింపు కానున్నాయి. దీంతో మాజీ మున్సిపల్ చైర్మన్ మనతో దంపతులు క్రిస్టియన్ సోదరులు ఉపవాస దీక్ష ముగింపులో భాగంగా అల్పాహారంతో పాటు భోజన ఏర్పాట్లు చేశారు. అన్ని మతాల వారికి అన్ని పండుగలు ప్రజలందరికీ సేవ చేస్తూ వారిలో ఒకరిగా దంపతులు ఉంటారు అనేది నియోజకవర్గ ప్రజలకు తెలిసిన సత్యం. మండల పరిధిలోని 21 ఫీట్ ఏరియాలోని సిఎస్ఐ చర్చ్, పట్టణంలోని కోర్టు ఏరియాలో గల సీయస్ ఐ చర్చ్ , జీకే కాలనీలోని సిఎస్ఐ చర్చ్ లలో ఉదయం అల్పాహారంతో పాటు జే కే కాలనీలోని హెబ్రెయిన్ చర్చ్, పాత బస్టాండ్ లోని ఆర్సిఎం చర్చిలలో భోజనం ఏర్పాట్లను చేశారు. అనంతరం క్రిస్మస్ సోదరులతో పాటు చర్చిల పాస్టర్లు మడత రమా వెంకట్ గౌడ్లను శాలువాలతో ఘనంగా సత్కరించి ఆశీర్వదించారు. ఎల్లప్పుడూ సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలలో ఒకరిగా ఉంటున్న వెంకట్ గౌడ్ దంపతులు కలకాలం ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ ఏసుప్రభు కి ప్రత్యేక ప్రార్థనలు ఆయా చర్చిల ఫాదర్లు కమిటీ సభ్యులు నిర్వహించారు.

# వైస్సార్ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం

- అసెంబ్లీ ఇంఛార్జి తుంపాల కృష్ణమోహన్ తుంపాల కృష్ణమోహన్

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)




ఖమ్మం నగరంలో ఖానాపురం హవేలీ ప్రాంతంలో ఆదివారం వైస్సార్ తెలంగాణ పార్టీ అదినాయకురాలు శ్రీమతి వైస్ షర్మిల పిలుపుమేరకు టీ - సేవ్ 3వ రోజు కార్యక్రమంలో భాగంగా బిఆర్ఎస్ ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు . కెసిఆర్ నిరుద్యోగుల పట్ల చూపుతున్న వివక్షా నోటిఫికేషన్ మరియు తదుపరి జరిగిన పేపర్ లీకేజీ దీనిలో భాగంగా పెద్ద తలకాయలు పాత్ర ఇవన్నీ బయటకు రావాలంటే సీబీఐ విచాణకు లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కోరారు. 30 లక్షల మంది నిరుద్యోగులు కెసిఆర్ నిర్లక్ష్యం వలన రోడ్ మీద పడ్డారు తెలంగాణ వచ్చాక బతుకులు మారతాయి అని ఎంతగానో ఎదురుచూసిన బిడ్డల బతుకులు ఈ రోజు కెసిఆర్ కుటుంబం వలన ఘోషిస్తున్నాయి ఆరోపించారు. ఇలాగే కొనసాగితే వచ్చే ఎన్నికల్లో కెసిఆర్ కి నిరుద్యోగులు, విద్యార్థులు తగిన బుద్ధి చెప్తారు అని ఈ సందర్భంగా ఖమ్మం అసెంబ్లీ ఇంఛార్జి తుంపాల కృష్ణమోహన్ అన్నారు. ఈ కార్యక్రమంలో మద్రి శ్రీనివాస్, పత్తిపాటి అప్పారావు, రావుల గంగరాజు, కందిమల్ల హరీష్, సగుర్తి సుధాకర్, గడ్డం కృష్ణ, జానకి రాములు, అరుణ, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

ఖాళీల వివరాలు :

ఖమ్మం: స్టాఫ్ రిపోర్టర్, ఖమ్మం ఆర్‌సి ఇన్‌చార్జ్, ఖమ్మం నగరం,కార్పోరేషన్, క్రైమ్, ఎడ్యుకేషన్.
పాలేరు: నేలకొండపల్లి, ఖమ్మం రూరల్.
మధిర: ముదిగొండ, బోనకల్, చింతకాని, మధిర టౌన్, మధిర ఆర్‌సి ఇన్‌చార్జ్.
సత్తుపల్లి: సత్తుపల్లి ఆర్‌సి ఇన్‌చార్జ్. సత్తుపల్లి టౌన్, ఎడ్యుకేషన్ పెనుబల్లి, వేంసూర్, కల్లూర్.
వైరా: వైరా ఆర్‌సి ఇన్‌చార్జ్. వైరా టౌన్,సుజాత నగర్, కొణిజర్ల, కారేపల్లి.

విలేకర్లు కావలెను

www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది

సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు , నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక ఆహ్వానం పలుకుతోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు అసక్తి గల వారు సంప్రదించగలరు.

సంప్రదించాల్సిన నెంబర్: 9346985298,9177450436



## అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే సండ్ర

**తల్లాడ ఏప్రిల్ 09 (విజయం న్యూస్):**

మండల పరిధిలో అన్నారుగూడెం గ్రామంలో అత్యంత వైభవంగా జరుగుతున్నటువంటి అంకమ్మ,మహాలక్ష్మమ్మ, మద్దిరావమ్మల జాతర ఆదివారం ముగియనుండడంతో, సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య అమ్మవార్లకు చీరె,సారే బహుకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ దేవతలను స్మరించుకొంటు,సాంప్రదాయ పద్ధతుల్లో ఇంత పెద్ద ఎత్తున జాతర నిర్వహించడం నిజంగా అభినందనీయమని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ దొడ్డ శ్రీనివాసరావు, వీరమోహన రెడ్డి,దుగ్గిదేవర వెంకట్ లాల్,ధూపాటి భద్రరాజు ,కోసూరి వెంకట నరసింహారావు, గోవిందు శ్రీనివాసరావు, ఆలయ కమిటీ సభ్యులు దొడ్డ చిన్న శ్రీనివాసరావు మారెళ్ళ దేవేందర్ రావు,దుగ్గినేని సత్యనారాయణ, తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, దిరిశాల వెంకటయ్య, దిరిశాల శ్రీనివాసరావు, పేరసానినరసింహారావు, యండ్రాతి రామారావు, రాయపాటి నరసింహారావు, దొడ్డ సాందీపులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## మండుతున్న ఎండలతో ప్రజలు విలవిల

### – నిర్మానుషంగా మారుతున్న రోడ్లు

౨ మండుతున్న ఎండల్లో ప్రజలు విలవిలలాడిపోతున్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఎండలు మండిపోతున్నాయి. ఇప్పుడే ఇలా ఉంటే మున్ముందు ఎలా ఉంటాయోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మండుతున్న ఎండల్లో జనసంచారం లేక మధ్యాహ్నం వేళలో రోడ్లన్నీ నిర్మానుషంగా మారుతున్నాయి. జంతువులు, పక్షులు చెట్ల నీడను ఆశ్రయిస్తున్నాయి. వాగులు, వంకల్లో నీరు ఇంకిపోతున్నది. మండుతున్న ఎండలో మూలంగా కొబ్బరి బొండాలకు, శీతల పానీయాలకు గిరాకీ పెరిగింది.

# బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి

- ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య
- తెలంగాణ రాష్ట్రం ఏర్పడినాక విభజన హామీలు ఏమేరకు నెరవేర్చారు చెప్పండి
- పెనుబల్లి గ్రామంలో ఇంటింటా తిరిగి బి.ఆర్.యస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనానికి ఆహ్వానం పలికిన ఎమ్మెల్యే సండ్ర

**సత్తుపల్లి , ఏప్రిల్ 9 (విజయం న్యూస్ ):**

ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అధ్వర్యంలో పెనుబల్లి మండలంలోని 17 గ్రామాలు ఒక యూనిట్ గా మండలపాడు గ్రామం ఆడవిమల్లెల క్రాస్ రోడ్డు నందు ఈనెల 12 న జరగనున్న ఆత్మీయ సమ్మేళనానికి ప్రతి ఒక్క బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త కుటుంబ సమేతంగా రావాలని కోరుతూ ఆహ్వాన పత్రికను, ముఖ్యమంత్రి కెసిఆర్ ఆత్మీయ సందేశం, గ్రామంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల వివరాలతో కరపత్రాలను అందజేసి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పెనుబల్లి గ్రామంలో ఇంటింటా తిరుగుతూ ఆహ్వానం పలికారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ..హైదరాబాద్ వేదికగా ప్రధాని నరేంద్ర మోడి తెలంగాణ పై ఉన్న అక్కస్సు ను వెళ్ళగక్కే విధంగా మాట్లాడిన మాటాలను తీవ్రంగా ఖండిస్తున్నాం, తెలంగాణ ఏర్పడిన తర్వాత కేంద్రంలో ఉన్న బిజేపి తెలంగాణ అభివృద్ధి కోసం ఎదైనా చేస్తానంటే అడ్డుకున్నాది ఎవ్వరో సమాదానం చెప్పాలన్నారు, తెలంగాణ వచ్చిన తరువాత విభజన చట్టం హామిలు ఒక్కటి కూడా అమలు చెయ్యకుండా విభజన చట్టంలో పెట్టిన నియోజకవర్గాల పునవిభజన ఏ మాత్రం ముందుకు తీసుకు రాలేదు అన్నారు. బయ్యారం ఉక్కు ప్యాక్టరీ, ఖాజీపేట రైల్వే కోచ్ విభజన చట్టంలో హామిలు ఉన్నాయి..ఇప్పటి వరకు అవి నిమ్మకు నిరేత్తినట్టుంది. మోడి 35 నిమిషాల ప్రసంగలో 30 సార్లు తెలంగాణ సర్కార్ పేరెత్తి తెలంగాణ ప్రభుత్వాన్ని అస్థిర పరచాటానికి తెలంగాణ సమాజన్ని అవహేళన చేసే విధంగా మోడి మాట్లాడారాన్నారు.ఈ కార్యక్రమంలో పెనుబల్లి బీఆర్ఎస్ అధ్యక్షులు కనగాల వెంకట్రావు, జడ్పిటిసి సభ్యులు చెక్కిలాల మోహన్ రావు, ఎంపీపీ లక్కినేని అలేఖ్య, సర్పంచ్ భూక్యా పంతులు, కోటగిరి సుధాకర్ బాబు, పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పాము కాటుకు నిర్లక్ష్యపు వైద్యం..

- ఆరేండ్ల చిన్నారి మృతి
- కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా.
- డీఎంహెచ్ఓ హామీతో విరమణ

ములుగు/నూగురు వెంకటాపురం/ఏప్రిల్ 9(విజయం న్యూస్):

వెంకటాపురం మండలంలోని వాడగూడెం గ్రామానికి చెందిన ఆరేండ్ల చిన్నారి కాసాడపు తేజస్విని ఆదివారం ఉదయం ఇంటిలో ఆడు తుండగా సుమారు 11 గంటలకు పాము కాటేసింది. గుర్తించిన తల్లిదండ్రులు, గ్రామ స్తులు వెంకటాపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. వైద్య సిబ్బంది తగిన వైద్యాన్ని అందించి ఏటూరు నాగారం ఆసుపత్రికి తరలించారు. ఆలస్య మైనందున మార్గం మధ్యలోనే బాలిక మరణించినట్లు అక్కడి వైద్య సిబ్బంది నిర్ధారించారు. పసికందు మరణ వార్త విన్న తల్లిదండ్రులు కన్నీరు మున్నీరయ్యారు. సరైన వైద్య సదుపాయాలు లేనప టికీ తగిన సూచనలు ఇవ్వకుండా వెంకటాపురం వైద్యాధికారి కాలయాపన చేశారని ఆరోపిస్తూ కాంగ్రెస్ పార్టీ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జంక్షన్ వద్ద ధర్నా నిర్వహించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించి చిన్నారి మృతికి కారణమైన వైద్యాధికారిణి, సిబ్బందిని ఉద్యోగ బాధ్యతలు నుండి తొలగించాలంటూ డిమాండ్ చేశారు. ఒక గంట వ్యవధి పాటు రాకపోకలు స్తంభించిపోయాయి. చిన్నారి మరణానికి కారణమైన వారిపై విచారణ జరిపించి చర్యలు తీసుకుంటామని డిఎంహెచ్ఓ అలెం అప్పయ్య చరవాణిలో హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు. చిన్నారి మృతితో ఆ కుటుంబంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.



# హ్యాట్రిక్ కొట్టడమే మన లక్ష్యం..

**(ఖమ్మం ప్రతినిధి–విజయం న్యూస్)**

వచ్చే ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి బీఆర్ఎస్ పార్టీని మళ్ళీ గెలిపించి హ్యాట్రిక్ సాధించాలని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. నియోజకవర్గాలలో ఆత్మీయ సమ్మేళనాలు చేపట్టాలని రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఖమ్మం త్రీ టౌన్ గుర్రం ఫంక్షన్ హాల్ నందు త్రీ టౌన్ పరిధిలోని డివిజన్ ల నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని మాట్లాడారు. మన కుటుంబం చాలా పెద్ద కుటుంబం అని, ముఖ్యమంత్రి కేసీఅర్ గారి అందించిన బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు అందరం కలిసి మన కుటుంబ పెద్ద అయిన కేసీఅర్ ని గెలిపించు కోవాలని సూచించారు. తెలంగాణలో సీఎం కేసీఆర్ అందించిన సంక్షేమం, చేసిన అభివృద్ధే బీఆర్ఎస్ పార్టీకి శ్రీరామరక్ష అని అన్నారు. కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ దేశంలోనే రోల్‌మాడల్‌గా నిలిచిందని కొనియాడారు. మీకు అన్ని విధాలుగా పార్టీ పూర్తి స్థాయిలో అండగా ఉంటుం దని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమంను మీ ద్వారా స్థానిక ప్రజలకు అందిం చాలని సూచించారు. మునుపె న్నడూ లేని విధంగా మన ప్రభుత్వం ప్రతి గడపకు ఏదో ఒక రూపంలో లబ్ధి పొందుతున్నారని గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుని వలె పని చేయాలని, మనం చేసిన, చేస్తున్న అభివృద్ధిని వారికి తెలియచెప్పాలని కోరారు. గడచిన కాలంలో లక్షల మందికి వివిధ రకాలుగా లబ్ధి చేకూరేలా పని చేశామని, రానున్న ఎన్నికల ను దృష్టిలో ఉంచుకుని ఈసారి హ్యాట్రిక్ లక్ష్యం గా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఖమ్మం చరిత్రలో నిలి చిపోయే విధంగా మురికి కూపంగా ఉన్న గోళ్ళపాడు ఛానల్ ను ఆధునీకరించి అభివృద్ధి చేసుకున్నామని, ఈ ఒక్క పనితో దాదాపు 11 డివిజన్లలోని ప్రజలు మూరు గు, దోమలు, అనారోగ్యం నుండి విముక్తులను చేసి 10 పార్కులు ఎర్పాటు చేసి ఆహ్లాదాన్ని పంచామని గుర్తు చేశా రు. ఆయా డివిజన్ల ప్రజలకు మాత్రమే కాకుండా నగరం మొత్తం మనం చేసిన మంచి పనులను విస్తృతంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత మనపై ఉంద న్నారు. ఇలాంటి కార్యక్ర మాన్ని ప్రజలకు విరివిగా చేరవేయల్సిన బాధ్యత మ నపై ఉందని, మనం చేసి న అభివృద్ధిని మనమే చా టి చెప్పాలని కోరారు. అవస రం అయితే డివిజన్ లలో మనం చేసిన అభివృద్ధిని వీడియో రూపంలో ప్రదర్శించి ప్రజలకు తెలియచెప్పాలని కోరారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలకు భోజనాలను మంత్రి పువ్వాడ స్వయంగా వడ్డించారు. అనంతరం వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు, ఎంపిలు నామా నాగేశ్వర రావు, వద్దిరాజు రవిచంద్ర, సుడా చైర్మన్ విజయ్, మేయర్ పునుకొల్లు నీరజ, ఏఎంసీ చైర్మన్ శ్వేత, బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు పగడాల నాగరాజు, త్రీ టౌన్ ఇంఛార్జి ఆర్జేసీ కృష్ణ పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే సండ్ర వృద్ధి చెందాడు..
# సత్తుపల్లి అభివృద్ధి కాంగ్రెస్‌తోనే ఆగిపోయింది



సత్తుపల్లి ఏప్రిల్ 9 (విజయం న్యూస్):

వేంసూరు లింగపాలెం సత్తుపల్లి నియోజకవర్గ శాశ్వత అభివృద్ధి కి పాటు పడింది కాంగ్రెస్ పార్టీ యే నని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య చేసిన అభివృద్ధి శూన్యం అని ఈ అంశంపై బిఆర్ఎస్ నాయకులతో బహిరంగ చర్చకు నేను సిద్ధమే అని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటూరి మానవతారాయ్ సవాల్ విసిరారు.ఆదివారం ఉదయం హాథ్ సే హాథ్ జోడోయాత్ర లింగపాలెం లో గడపగడపకు 5 రోజులుగా పర్యటించి లింగపాలెం లో హాథ్ సే హాథ్ జోడోయాత్ర ను ముగించుకుని అనంతరం వేంసూరు మండల కేంద్రంలో వేంసూరు మండల కాంగ్రెస్ నాయకులు మందలపు శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన ప్రసంగించారు.ఈ సందర్భంగా మానవతారాయ్ మాట్లాడుతూ కల్లూరు డబుల్ బెడ్రూమ్ ల కేటాయింపు లో అన్యాయం జరిగిందని రిలే నిరాహార దీక్షలకి దిగిన 22మంది మహిళల అణిచివేయడానికి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య వారి పై బైండోవర్ కేసులు బనాయించి చరిత్ర సృష్టించి పాపం మూటగట్టుకున్నాడని,దీనికి త్వరలోనే ఎమ్మెల్యే సండ్ర తగిన మూల్యం చెల్లించుకుంటాడని ఆయన మండిపడ్డారు. గతంలో సత్తుపల్లి నియోజకవర్గాన్ని ఏలిన ఎమ్మెల్యే లు మంత్రులు,ముఖ్యమంత్రులు ఏవరూ మహిళల పైన తప్పుడు కేసులు పెట్టలేదని తెలిపారు.సత్తుపల్లి నియోజకవర్గం లో పేద వాళ్ళకి కూడు పేట్టి ఇందిరమ్మ గూడులు నిర్మించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని మానవతారాయ్ గుర్తు చేశారు.అభివృద్ధి చేశాం అని చెప్పుకునే సండ్ర ఆయన అనచరులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాత్రమే అభివృద్ధి చెందారని సత్తుపల్లి లో పేదవాళ్ళ బ్రతుకులు మారలేదని మానవతారాయ్ పేర్కొన్నారు.సత్తుపల్లి నియోజకవర్గం లో కాంగ్రెస్ ను ఈ సారి గెలిపిస్తే సత్తుపల్లి థర్మల్ పవర్ స్టేషన్ ఏర్పాటు చేసి స్థానిక నిరుద్యోగులకి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు.సండ్ర ప్రతి పక్షంలో ఉన్నప్పుడు సత్తుపల్లి జిల్లా ఏర్పాటు ఉద్యమంలో పాల్గొని అధికార పార్టీ లో చేరాక ఆ డిమాండ్ ని మరిచి సత్తుపల్లి ప్రజల్ని మోసం చేసిన మోసగాడు విమర్శించారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సత్తుపల్లి నియోజకవర్గం లోని అన్ని మండలాల్లో ప్రభుత్వ స్థలాలను గుర్తించి పేదవారికి 100గజాల చొప్పున పంచుతామని హామీ ఇచ్చారు. ప్రజలం దరిని మద్యం మత్తులో ఉంచి ఆదాయం కోసం 24 గంటల మద్యం దుకాణాలు తెరవటం సిఎం కెసిఆర్ నీచ పరిపాలనకు నిదర్శనం అని అన్నారు. వేంసూరు మండల కాంగ్రెస్ నాయకులు మోరంపూడి చంద్రశేఖర్, సింగపోగు చిన్న రంగయ్య, మల్లెల కేశవరావు, తన్నీరు మహేష్, డొక్కా లచ్చయ్య ,సత్తుపల్లి మండల కాంగ్రెస్ నాయకులు ఐ.కృష్ణ, కంభంపాటి కాంతారావు, సత్తుపల్లి జెఏసి చైర్మన్ ఉమామహేశ్వరాచారి, ఎండి సమద్, కొమ్మెపల్లి బాజి, మోరుబోయిన ప్రసాద్ యాదవ్,పసల ఏడుకొండలు, బలుసుపాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి వైద్యానికి ఆర్థిక సహాయం

**ఎల్ఓసి లెటర్ అందజేసిన ఎమ్మెల్యే సండ్ర**
**ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు**

**తల్లాడ ఏప్రిల్09 (విజయం న్యూస్)**

ఖమ్మం జిల్లా తల్లాడ మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన రాచమల్ల శివ, తేజ దంపతుల కుమార్తె చిన్నారి ఆద్య పుట్టుకతోనే మూగ, చెవుడుతో జన్మించింది. పాపకు నాలుగు సంవత్సరాలు వచ్చినప్పటికీ చెవులు వినపడక, మాటలు రాకపోవడంతో కుటుంబ సభ్యులు అనేక అవస్థలు పడ్డారు. ప్రైవేట్ వైద్యం చేయించినప్పటికీ మాటలు రాకపోవడంతో ఈ విషయాన్ని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి చొరవతో సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య దృష్టికి తీసుకువచ్చారు. దీంతో వెంటనే ఎమ్మెల్యే సండ్ర ఆ వివరాలు సేకరించి పాపకు



వైద్యానికి అయ్యే ఖర్చుల నిమిత్తం ఏడు లక్షల (ఎల్ఓసీ) లెటర్ మంజూరయ్యే విధంగా కృషి చేశారు. ఈ లెటర్ ను ఆదివారం నారాయణపురం గ్రామంలోని వారి స్వగ్రామంలో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆ పాపకు, కుటుంబ సభ్యులకు అందించారు. ఈ లెటర్ ద్వారా పాపకు మెరుగైన వైద్య సేవలు అందించనున్నారు. తమ పాప కోసం ఏడు లక్షలు మంజూరు కృషిచేసిన ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య కి, స్థానిక నాయకులకు పాప కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే సండ్ర సత్తుపల్లి నియోజకవర్గంలో నిత్యం ప్రజల మధ్య ఉంటూ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు నియోజకవర్గ ప్రజలకు అనేక సౌకర్యాలు అందించడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు దుగ్గిదేవర వెంకట్ లాల్, వైరా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ దూపాటి. భద్ర రాజు,సర్పంచ్ ల సంఘం మండల అధ్యక్షుడు శీలం కోటారెడ్డి, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జివిఆర్, ఉప సర్పంచ్ గుండ్ల వెంకటేశ్వర్లు, నాయకులు దగ్గులు శ్రీనివాస్ రెడ్డి, వజ్రాల వీరారెడ్డి, నాగిరెడ్డి. గంగుల రాజశేఖర్ రెడ్డి. నారాయణ రెడ్డి. గోవర్ధన్ రెడ్డి. తెల్లూరి రఘు. సంఘసాని శీను. తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరానికి విశేష స్పందన....

## పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన...
## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు..

**మణుగూరు ఏప్రిల్ 9 (విజయం న్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లోని పూల మార్కెట్ ఏరియా నందు భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం, యువజన విభాగం, ఓబి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో తన జన్మదిన సందర్భంగా ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ %ఽ% పినపాక శాసనసభ్యులు %ఽ% భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఆదివారం నాడు ప్రారంభించడం జరిగింది, అదేవిధంగా తన జన్మదినాన్ని పురస్కరించుకొని చేపట్టిన శిబిరంలో రక్తదానం చేయడం చాలా అభినందనీయమని రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు, ప్రతి ఒక్కరం రక్తదానం చేద్దాం ఆపదలో ఉన్నవారికి అండగా నిలుద్దాం, అన్నారు,





# ఆత్మీయ సమ్మేళన ఆహ్వానం పత్రికల పంపిణీ

**సత్తుపల్లి ఏప్రిల్ 9 (విజయం న్యూస్) :**

ఎన్టీఆర్ నగర్ 8 వార్డులో ఆదివారం ఉదయం మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ ఆధ్వర్యంలో సత్తుపల్లి పట్టణంలో ఈ నెల 11వ తేదీన జరగబోయే బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన సభకు సమావేశంకు ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని ఆదివారం నాడు ఇంటింటి ఆహ్వాన పత్రికలో అందజేయడం కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కరపత్రాలు అందజేశారు, ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ షేక్. చాంద్ పాషా, మాజీ కౌన్సిలర్ జాన్ బీ. కోఆప్షన్ సభ్యులు తడిక మళ్ల ప్రకాశరావు. వల్లభనేని పవన్. జిన్ని సత్యవతి .నాగమణి .శాంతి ప్రియ. కృష్ణవేణి .కవిత. లాల్ బి. రాజి. అన్వరి . హాఫీజ. వహీదా. భాష .సుభాని. ఖలీల్. వీరస్వామి. సత్తార్ పాషా. వీరభద్రం మీర్జావలి. నాజిం. ఉమర్ అలీ. మస్తాన్ అన్వర్ మోసీన్. సాబీర్. తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం జిల్లా పెరిక సంక్షేమ సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకరణ

**(ఖమ్మం-విజయం న్యూస్) :**

మూడవ పట్టణం గాంధీచౌక్ లోని రాఘవ మహల్ థియేటర్ ఉమెన్స్ కళాశాల వెనుక గల లక్ష్మీశ్రీనివాస ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన పెరిక కుల ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర పెరిక సంఘం అధ్యక్షులు మద్దా లింగయ్య, బండి పుల్లయ్య ఎక్స్ ఎమ్మెల్యే , చుంచు ఉషన్న గటిక విజయకుమార్ , దొంగరి వెంకటేశ్వర్లు, సుంకరి ఆనంద్, భూసాని శ్రీనివాస్ , వలిశెట్టి సత్యనారాయణ , అంకతి విజయ్ కుమార్, బంద్ శ్రీధర్ బాబు, కుంచాల శ్రీనివాస్ , అల్లం కిషన్ లు పాల్గొని జిల్లా, మండల, యువజన, మహిళ నూతన కమిటీలను ఏర్పాటు చేసి ప్రమాణ స్వీకారం చేయించారు . ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ కులంమంటే బలమని అలాంటి కులాన్ని మనం గౌరవించుకోవాలని ఈ ఆత్మీయ సమావేశంలో పెరిక కులస్తులంతా పాలుపంచుకోవడం అభినందనీయమన్నారు. మాజీ, తాజా కమిటీ సభ్యులందరూ కలిసికట్టుగా పనిచేసి పెరిక కుల సంఘం అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు . పెరిక కుల సంఘం పిల్లలను విద్యారంగంలో రాణించి ఆర్థికంగా , విద్యా పరంగా , ఉద్యోగ పరంగా, రాజకీయంగా ఎదగాలన్నారు. మనమంతా కమ్యూనిటీగా ఐక్యంగా ఉన్నప్పుడే మనకు గుర్తింపు లభిస్తుందన్నారు. పెరిక కులస్తులలో కూడా పోలీస్ అధికారులు, డాక్టర్లు, ఎన్నారైలు, వ్యాపారస్తులు, ఇంజనీర్లుగా స్థిరపడ్డవారు ఉన్నారని గుర్తు చేశారు. మనకంటే తక్కువ జనాభా ఉన్నవారు రాజకీయంగా మరియు ఆర్థికంగా ఎదుగుతున్నారు. కానీ మనం ఎందుకు ఎదలేకపోతున్నాం అన్నది మనమే ఆలోచించుకోవాలని అన్నారు. సమాజంలో మనం ఎదుగుతూ మిగతా కులాలను కలుపుకుంటూ పోతూ సన్నిహితంగా నడుచుకోవాలని సూచించారు. ఖమ్మం జిల్లా పెరిక సంక్షేమ సంఘం నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా బందు సూర్యం, జిల్లా అధ్యక్షులు గజవెల్లి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి చింతల లింగేశ్వర రావు, కోశాధికారి పత్తిపాక వెంకటేశ్వర్లు, యువజన కమిటీ అధ్యక్షులు దేవరగట్ల ఈశ్వర్ , ప్రధాన కార్యదర్శి గొర్ల గురవయ్య, కోశాధికారి నిగిడాల కొండలరావు, ఉపాధ్యక్షులు నిగడాల శ్రీనివాసరావు, దుండె రాజు, జాయింట్ సెక్రెటరీ లు జుట్టు కొండ చైతన్య, అంకతి దామోదర్ , మహిళా కమిటీ అధ్యక్షులు చిత్తలూరు జయమ్మ, ప్రధాన కార్యదర్శి పత్తిపాక లత, ఆర్గనైజింగ్ కార్యదర్శి బెడద సరళ లు నియమించబడ్డారు .

vijayam_daily vijayam_telugu vijayam_news విజయం

# కార్యకర్తలే బీఆర్ఎస్ బలగం..బలం





**మొదటి పేజీ తరువాయి..**

పార్టీ అభ్యర్థుల గెలుపు కార్యకర్తల భుజస్కందాలపైనే ఉందన్నారు. దేశంలోనే అన్ని అంశాల్లోనూ తెలంగాణా నెంబర్ వన్ అభివృద్ధిని సాధించిందని కేంద్రమే స్వయంగా చెబుతుందని, కానీ రావాల్సిన నిధులు,ప్రాజెక్టులు మాత్రం ఇవ్వడం లేదని అన్నారు. వెనుకబడిన జిల్లాల కు రావాల్సిన నిధులు గురించి పార్లమెంటులో ప్రశ్నించానని, మూడేళ్ళుగా దాదాపు రూ.1350 కోట్లు తెలంగాణాకు కేంద్రం ఎగవేసిందని అన్నారు. జాతీయ రోడ్లు నిర్మాణంలో కూడా ప్రజలపై భారాలు మోపుతున్నారని అన్నారు.టోల్ టాక్స్ రూపంలో దోపిడీ చేస్తున్నారని అన్నారు. రాష్ట్రాల నుంచి పన్నులు వసూలు చేస్తున్న కేంద్రం తిరిగి చెల్లించేటప్పుడు వివక్షత చూపిస్తున్నారని గణాంకాలతో వివరించారు. ప్రధాని హైదరాబాద్ వచ్చి ఖమ్మం - దేవరపల్లి జాతీయ రోడ్డుకు శంకుస్థాపన చేశారని, తనకు పంపిన ఆహ్వానం లో తన పేరు కూడా లేదని నామ మండిపడ్డారు. గోళ్లపాడు ఛానల్ గోస అందరికీ తెలిసిందే నని, గతంలో ఎలా ఉండేది... ఇప్పుడెలా ఉందో తెలుసన్నారు. అందమైన పార్కులతో ఆహ్లాదకరంగా ఉందన్నారు . ఖమ్మం నగరం ఎంతో అభివృద్ధి ని సాదించిందన్నారు. మిరుమిట్లు గొలిపే ఖమ్మం నగరం హైదరాబాద్ తో పోటీ పడుతుందన్నారు. ఇంకా ఈ సమావేశంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, సూడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,ఆర్జేసీ కృష్ణ, పగడాల నాగరాజు, టీఏసీ సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్, ఏఎంసీ చైర్మన్ డోరేపల్లి శ్వేత, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు తో పాటు నామ సేవా సమితి నాయకులు పాల్వంచ రాజేష్,



చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్, భార్గవ్ పాల్గొన్నారు.

# పాలేరు గడ్డ కాంగ్రెస్ అడ్డ

**మొదటి పేజీ తరువాయి..**

**(తిరుమలాయపాలెం/కూసుమంచి-విజయం న్యూస్)**

పాలేరు గడ్డా కాంగ్రెస్ అడ్డా అని పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు అన్నారు. దమ్మాయిగూడెంలో జరిగిన పత్రికా విలేకరుల ఆత్మీయ సమ్మేళనంలో రాయల నాగేశ్వరావు ఆయన మాట్లాడారు. పాలేరులో 14 సార్లు ఎన్నికలు జరిగితే అందులో 11 సార్లు కాంగ్రెస్ పార్టీ అద్భుతమైన విజయం సాధించిందని, మూడు సార్లు మంత్రి పదవి పాలేరు నియోజకవర్గానికి దక్కిందన్నారు. కాంగ్రెస్ నిర్మాణం చేసిన ప్రాజెక్టులు, రోడ్లు మినహా బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిందేమి లేదన్నారు. ఆనాడు సంభాని చంద్రశేఖర్ 2006లోనే ఇంటింటికి సురక్షితమైన తాగునీటిని ఢీఫ్లోరైడ్ ప్రాజెక్టు ద్వారా అందించారని, ఇప్పుడు ఆ పథకాన్ని మిషన్ భగీరథ పథకం అని చెప్పుకుంటున్నారని ఆరోపించారు. ఎన్ఎస్పీ, ఎస్ఆర్ ఎస్ పీ కాలువలను నిర్మాణం చేసింది. ప్రాజెక్టులను నిర్మాణం చేసింది. పాలేరు జలాశయంను తయారు చేసింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఆ ప్రాజెక్టుల వల్ల నేడు రైతులు సుబీక్షంగా ఉంటున్నారని అన్నారు. పాలేరు నియోజకవర్గ ప్రజలు ఎంతో క్లారిటీతో ఉన్నారరని, ఎన్ని పార్టీలు కలిసిన రాబోయే ఎన్నికల్లో మరోసారి కాంగ్రెస్ ను గెలిపిస్తారని, కంచుకోటగా మరోసారి నిరూపించబోతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలే కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తాయన్నారు. ఎన్నో సంవత్సరాలుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజల శ్రేయస్సుకోసం ఎన్నో ప్రభుత్వ రంగ సంస్థలను నెలకొల్పిందని అన్నారు. కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజాధనాన్ని కార్పోరేట్ శక్తులకు అప్పగించి ప్రభుత్వ రంగ సంస్థలను అంగడిలో సరుకులు లాగా అమ్మేస్తుంది దుయబట్టారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని ఆయన అన్నారు. ప్రజలే కార్యకర్తలే కాంగ్రెస్ బలం బలగమని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీని మోసం చేసి వెళ్లినవారు చరిత్ర హీనులుగా నిలిచిపోతారని ఆరోపించారు. పాలేరులో ఇంతవరకు కాంగ్రెస్ ఓట్ బ్యాంకు చేరిగిపోలేదని 2024 ఎలక్షన్ లో పాలేరులో కాంగ్రెస్ జెండా ఎగరటం ఎవరు ఆపలేరని అన్నారు.

# పలు కుటుంబాలకు ఎంపీ నామ నాగేశ్వరరావు పరామర్శలు



**మృతులకు నివాళి - సంతాపం - కుటుంబాలకు ఓదార్పు**

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఆదివారం కొత్తగూడెం నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్తగూడెం పట్టణంలో పలు కుటుంబాలను పరామర్శించారు.లక్ష్మీదేవిపల్లి లోతు వాగులో కొట్టి వెంకటేశ్వర్లు కుటుంబాన్ని, పెండ్యాల రుద్రకుమార్ కుటుంబాన్ని, లక్ష్మీదేవిపల్లిలో ఇటీవల మృతి చెందిన ఎలక్ట్రసిటీ రిటైర్డ్ ఏడీ సోమిశెట్టి దుర్గాప్రసాద్ కుటుంబాన్ని, సంధ్యానగర్ లో తుమ్మల కోటేశ్వరరావు గారి కుటుంబాన్ని పరామర్శించారు. మేదర్ బస్తీలో ప్రముఖ వస్త్ర వ్యాపారి తాటిపల్లి విశ్వ%శీ%బాబు, శంకర్ బాబు కుటుంబాలను నామ పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా నామ మృతుల చిత్ర పటాలకు పూలమాల వేసి, శ్రద్ధాంజలి ఘటించి, సంతాపం తెలిపారు. మృతుల ఆత్మకు శాంతి కలగాలని నామ దైవాన్ని ప్రార్ధించారు.ఈ కార్యక్రమాల్లో రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, కొత్తగూడెం జెట్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, టీఏసీ సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్, దిశ సభ్యులు గుగులోత్ కృష్ణ, లగడపాటి రమేష్, సురేష్ గౌడ్, కుమారస్వామి, శేఖర్, భూపతి శ్రీనివాస్, నామ సేవా సమితి నాయకులు పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు పాల్గొన్నారు.

